## మార్కండేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

చిల్పూరు, నవంబర్ 18 : మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్మించిన భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం సభ్యులు ఆలయాన్ని నిర్మించడం ఆనందకరమన్నారు. పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలుకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, చిల్పూరు మండల అధ్యక్షుడు గజ్జేల దామోదర్, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఎడవల్లి మల్లారెడ్డి, తాళ్లపల్లి సంపత్‌కుమార్, సమ్మయ్య, బొమ్మిశెట్టి బాలరాజు, యాదగిరి, బత్తుల రాజన్ బాబు, మంద రాజు, రఘునాథ్, యుగేందర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌కు శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రఘునాథపల్లి నవంబర్ 18: గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్‌గా నియమితులైన మారు జోడు రాంబాబును మండల కేంద్రంలోని వారి నివాసంలో సోమవారం పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కోమల్లకు చెందిన బొల్లపల్లి కుమారస్వామి(ఎర్ర) ఆద్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాంబాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంద కుమారస్వామి, గాదె రమేశ్, తాటికొండ వెంకటేశ్‌యాదవ్, బొల్లపల్లి కుమారస్వామి, బాల్నె పరశురాములు, నామాల బుచ్చయ్య, లోనె శ్రవణ్‌కుమార్, మాజీ సర్పంచ్ శిరాత్రి కొమురయ్య పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఉంటా

కృత్రిమ కాలుతో అజయ్‌కుమార్

జనగామ రూరల్, నవంబర్ 18 : నిరుపేదలకు ఎల్లప్పుడు నిరంతరం అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మండలంలోని గోపరాజుపల్లికి చెందిన నిరుపేద ముదిరాజు కుటుంబానికి చెందిన సొడబోయిన అజయ్ కుమార్‌కు రెండు నెలల క్రితం రూ.1.50 లక్షల ఎల్‌వోసి మంజూరు చేయించారు. దీంతో కృత్రిమ కాలును అజయ్‌కుమార్‌కు అమర్చారని ఆయన తెలిపారు. అండగా నిలిచిన కిరణ్‌కుమార్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజన నేతల అరెస్టును తీవ్రంగా ఖండించాలి

నర్మెట, నవంబర్ 18: రాష్ట్ర వ్యాప్తంగా లగచర్ల గిరిజన రైతులకు అండగా నిలిచి పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులను, కార్యకర్తలను రాత్రి నుంచి అక్రమంగా అరెస్టు చేయడాన్ని సేవాలాల్ సేన జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సేవాలాల్ సేన జిల్లా ప్రదాన కార్యదర్శి ధారావత్ రమేశ్‌నాయక్ సోమవారం విలేకరులతో మాట్లాడారు. లగచర్ల బాధితులకు అండగా ఉన్నామని, అక్కడి రైతుల అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ సేన చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయాలని కుట్రతో అరెస్టులు చేస్తున్న రేవంత్ సర్కారు విధానాలను నిరసించారు. ప్రభుత్వ అణిచివేత వైఖరిని ప్రతిఒక్కరూ నిరసించాలని కోరారు.

## ట్రెక్కింగ్ క్యాంపునకు ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపిక

ఎంపికైన క్యాడెట్లతో ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 : మండలంలోని చాగల్లు జడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మహారాష్ట్ర లోని కొల్లాపూర్‌లో నిర్వహించే ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపునకు ఎంపికయ్యారు. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల మాజీ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి కొల్లూరి ప్రకాశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించే ట్రెక్కింగ్ క్యాంపులో 33 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి తమ విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ప్రకాశం తెలిపారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థుల్లో మానసిక స్థిరత్వం, క్రమశిక్షణ, దేహదారుఢ్యం, సేవాగుణం పెంపొందుతాయన్నారు. వీరు క్యాంపునకు ఎంపికయ్యేందుకు అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి రుద్రారపు శాంతి కృషి చేశారన్నారు. ట్రెక్కింగ్‌కు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం, ఎంఈవో కొమురయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం అంజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, పరమేశ్వరి, రంజిత్‌కుమార్ అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS
jobs Apply Now!
★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

RENT

★3 floors building for rent, each floor has 3600sqft Ground floor for parking place available, opp:ASM DEGREE & PG WOMENS COLLEGE,Fort Road Warangal M: 9849987808/8309884828.
NTW-17373

WANTED HOSPITAL STAFF
★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్
- బందోబస్తుతో హైదరాబాద్‌కు జవాబు పత్రాల తరలింపు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న షేక్‌రిజ్వాన్ బాషా

జవాబు పత్రాలను తరలిస్తున్న అదనపు కలెక్టర్

జనగామ, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : రెండురోజులుగా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో రెండో రోజు సోమవారం మొత్తం 5,446 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 2,366 గైర్హాజరయ్యారు. 3,080 మంది మాత్రమే పరీక్షలు రాశారు. జిల్లా కేంద్రంలోని ధర్మకంచ కళాశాలలో 240 మందికి గానూ 67 మంది గైర్హాజరు కాగా, 173 మంది పరీక్షలు రాశారు. సెయింట్ పాల్ హైస్కూల్‌లో 336 మందికి గాను 97 మంది గైర్హాహాజరు కాగా 173 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. పట్టణంలోని ధర్మకంచ, సెయింట్‌పాల్స్ గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం వైద్య శిబిరాన్ని పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు సహా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గోపిరామ్, హౌసింగ్ ఈఈ దామోదర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీ లత, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.పావని కుమారి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ మన్యం కొండ, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ దేవకుమార్, తదితరులు ఉన్నారు.

### పోలీసు బందోబస్తు మధ్య జవాబు పత్రాల తరలింపు

జిల్లాలో రెండురోజులుగా నిర్వహించిన గ్రూప్-3 పరీక్షల (పేపర్-1,2,3)కు సంబంధించి సీల్ వేసిన ఓఎంఆర్ జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు నడుమ సోమవారం సాయంత్రం తరలించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూం నుంచి సీల్ వేసి హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయానికి తరలించారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షణలో ఏసీపీ పార్థసారథి, జిల్లా విద్యా శాఖాధికారి రాము, సిబ్బంది జవాబు పత్రాల తరలింపును పరిశీలించారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

జనగామ, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయించడంతోపాటు బస్తాల లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. సోమవారం లింగాల ఘనపురం మండలం నెల్లుట్ల, పటేల్ గూడెం, నవాబుపేట, దేవరుప్పుల మండలం చిన్నమడూరు, సింగరాజుపల్లె, దేవరుప్పుల, కొత్తవాడ గ్రామ పంచాయతీల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు సరైన విధంగా ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతుల ఖాతాల్లోకి సకాలంలో కొనుగోలు నగదు జమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట డీటీ సీఎస్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు పరిశీలించిన కలెక్టర్

తరిగొప్పుల : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్.రిజ్వాన్‌బాషా సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తేమ శాతం రాగానే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులకు కల్పించిన సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సన్న ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించి మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరాచారి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవల్లిక పాల్గొన్నారు.

## సీఎం సభకు జిల్లా నుంచి 4,455 మహిళలు : డీఆర్డీవో

జనగామ, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జనగామ జిల్లా నుంచి 4,455 మంది స్వయం సహాయక సభ్యులను 99 బస్సుల్లో తరలిస్తున్నట్లు డీఆర్‌డీవో వసంత తెలిపారు. బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ, ఇందిరా మహిళాశక్తి భవనాలకు అక్కడి నుంచే శ్రీకారం చుడుతారని చెప్పారు. సీఎం సభలో హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్, పెంబర్తి బ్రాస్ వస్తువులతో ఆర్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నేడు సీపీఎం మండల మహాసభ

దేవరుప్పుల, నవంబర్ 18: సీపీఎం మండల మహాసభను మంగళవారం సింగరాజుపల్లిలోని తుమ్మ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సాయుధపోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి ప్రాంగణంలో మహాసభ నిర్వహిస్తామన్నారు. ఇందులో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటంపై చర్చిస్తామన్నారు.

## శివ పార్వతుల కల్యాణం

శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 : కార్తీక మాసం సందర్భంగా మండలంలోని శివునిపల్లిలో సోమవారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పార్శి రంగారావు, స్వప్న దంపతులు వారి కుమార్తె శివాణితో కలిసి వేడుకలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.

## రూ.400 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జీవో కాపీలను చూపిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ.400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు కడియం తెలిపారు. సీఎంకు, సంబంధిత మంత్రుల కు పంపిన ప్రతిపాదనలకు జీవోలు వచ్చాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సుమారు రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు నిధులు వెచ్చిస్తారని తెలిపారు. స్థానికంగా రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందన్నారు. గతంలో ఆర్టీసీ డిపోకు కేటాయించిన నాలుగు ఎకరాల స్థలంలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి రూ.60 కోట్లు మంజూరయ్యాయని ఆయన వివరించారు. రూ.150 కోట్లతో ఇంద్రనగర్ నుంచి మల్లన్నగండి వరకు డబుల్ రోడ్ మంజూరైందన్నారు. టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు పూర్తయ్యాక డిసెంబర్ నెలలో లేదా జనవరిలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని శ్రీహరి పేర్కొన్నారు.

## శివాలయాల్లో వైభవంగా కార్తికమాస పూజలు

సిద్ధేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

బచ్చన్నపేట, నవంబర్ 18 : మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయస్వామి ఆలయంతో పాటు, కొడవటూరులోని సిద్ధేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు గణపురం ఆనంద్‌స్వామి, ఓంనమశివాయ, సదాశివుడు, మహాశివుడు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల దర్శనార్థం ఆలయాలు తెరచి ఉంచారు. కార్తీకమాసం సోమవారం పురస్కరించుకుని భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మార్కండేయస్వామి ఆలయంలో పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో చిందం వంశీ, సిబ్బంది నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగం భాను ప్రకాశ్‌రెడ్డి, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పసరమడ్ల పశువైద్యశాల

జనగామ రూరల్, నవంబర్ 18 : మూగ జీవాల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే పశువైద్యశాల శిథిలావస్థకు చేరిన దుస్థితి మండలంలోని పసరమడ్లలో నెలకొంది. పశువులు, గొర్రెలు, మేకలకు వ్యాధులు ప్రబలినా, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తినా నివారణకు పశువైద్యశాల డాక్టర్ చికిత్స అందిస్తుంటారు. జీవాలకు ఏదైనా జబ్బు చేస్తే వాటిని ఇక్కడికి తీసుకురావడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తారు. వైద్యశాల నేడు శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి కొత్త భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

## కార్మికుల సమస్యలపై పోరాటం

రఘునాథపల్లి, నవంబర్ 18: భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న ఆందోళన నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హనుమకొండ-వరంగల్ హైవేపై కరుణాపురం బస్టాండ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య, కార్యదర్శి పసుల వెంకటస్వామి, నాయకులు కొమ్మగల్ల కృష్ణ, కొయ్యడ యాదగిరి, నీలం భాస్కర్, ఎడ్ల యాకస్వామి పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాన్ని ఆరోగ్యశాఖకు అప్పగించిన ఆర్డీవో

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18 : కలెక్టర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ఆర్టీసీ స్థలాన్ని ఆర్డీవో డీఎస్ వెంకన్న వైద్యశాఖకు అప్పగించారు. ఈ మేరకు సోమవారం వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ వీరాంజనేయులుకు భూమి పత్రాలను అందించారు. గత బీఆర్ఎస్ పాలనలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి నాటి సీఎం కేసీఆర్ వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి జీవో జారీ చేశారు. అయితే దవాఖానకు అనువైన స్థలం లేకపోవడంతో ఆర్టీసీ డీపో కోసం సర్వే నంబర్ 760/1 లో గతంలో కేటాయించగా దీనిని వంద పడకల ఆసుపత్రికి ఇవ్వాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో ఆదివారం దీనికి సంబంధించిన జీవోను ఉన్నతాధికారులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు ఆర్డీవో డీఎస్ వెంకన్న వైద్య విధాన పరిషత్ జిల్లా అధికారి వీరాంజనేయులు, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌కు స్థల పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ రవీందర్, ఆసుపత్రి సూపరిండెంట్ సంధ్య, వైద్యాధికారి అజయ్, ఆర్టీసీ ఈఈ భాస్కర్‌రావు, కంట్రోలర్ బాబు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలో తప్పులు లేకుండా ఫారాలు నింపాలి : కలెక్టర్

నర్మెటలో సర్వే వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్

నర్మెట, నవంబర్ 18: ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే ఉద్యోగులు తప్పులు లేకుండా సర్వే ఫారాలను నింపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే ఫారాలను నింపాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమాచారాన్ని పారదర్శకంగా సర్వే సిబ్బందికి అందివ్వాలని ఆయన కోరారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్‌చౌదరి, ఆర్ఐ సాయిబాబా, పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

### సర్వేలో పొరపాట్లు రానివ్వొద్దు : డీపీవో

బచ్చన్నపేట : సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటా సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో అన్ని వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. సర్వే సమయంలో ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలన్నారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ రోజుకు 15 నుంచి 20 కుటుంబాల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. సెలవు దినాల్లో సైతం ఎన్యుమరేటర్లు సర్వే చేపట్టాలన్నారు. సూపర్‌వైజర్లు ప్రతి రోజు సర్వే జరుగుతున్న తీరును పరిశీలించాలన్నారు. తప్పులు లేకుండా నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి సర్సింహచారి, ఎన్యుమరేటర్ రజిని పాల్గొన్నారు.

## వ్యవసాయరంగానికి సర్కారు ప్రాధాన్యం

జఫర్‌గఢ్, నవంబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన రైతు సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీహరి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లకు క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల లోపు పంట రుణాల మాఫీ డిసెంబర్ 9లోపు పూర్తవుతుందన్నారు. యంగ్ ఇండియా పథకంలో కింద జఫర్‌గఢ్‌కు సమీకృత గురుకులాల భవనాల సముదాయ నిర్మాణానికి రూ.150 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. స్థానిక పీఏసీఎస్ నూతన భవన నిర్మాణానికి రూ.కోటి మంజూరు చేస్తానని కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. టెస్కాప్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాలాభిషేకం చేసి, ధాన్యానికి బోనస్ పొందిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో జఫర్‌గఢ్ సొసైటీ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరిష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మాజీ చైర్మన్లు అన్నం బ్రహ్మారెడ్డి, భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, సొసైటీ వైస్ చైర్మన్ నర్సింగం, మార్కెట్ డైరెక్టర్, ఏడీఏ వసంత, సుగుణ, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీవో సుమన్, ఏవో కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దు : ఎస్సై

మాట్లాడుతున్న ఎస్సై శ్రావణ్‌కుమార్

లింగాలఘనపురం, నవంబర్ 18 : ధాన్యాన్ని రైతులు రోడ్లపై ఆరబోస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రహదారులకు ఇరువైపులా వరి పొలాలున్నాయని తెలిపారు. కోతల అనంతరం ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తుండడంతో వాహనదారులకు ప్రమాదాలకు గురవుతున్నారని ఎస్సై తెలిపారు. మరికొందరు రైతు వరికుప్పలు రోడ్లపై పెడుతుండడంతో ప్రమాదకరంగా ఉంటున్నాయని వివరించారు. ఇకపై రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయొద్దని కోరారు. నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

రేషన్ బియ్యంను చూపుతున్న పోలీసులు

దేవరుప్పుల, నవంబర్ 18 : మండలంలోని మన్‌పహాడ్‌లో అక్రమంగా నిల్వ చేసిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. మన్‌పహాడ్‌లోని వేల్పుకొండ చంద్రయ్య ఇంట్లో రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం రావడంతో సోమవారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం కనిపించడంతో సీజ్ చేశారు. చంద్